## నేడు రైతు దీక్ష

బండ్లగూడ, జనవరి 16 : రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో రైతులకు మద్దతుగా నేడు బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే రైతు దీక్షకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజు తెలిపారు.
గురువారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన మోసాలను వివరించి వారి తరుపున దీక్ష చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి ప్రతి నాయకుడు కార్యకర్త తమ వంతు కర్తవ్యంగా రావాలని పిలుపునిచ్చారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బంజారాహిల్స్,జనవరి 16: విద్యుత్ కేబుళ్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల కత్తిరింపు తదితర పనుల కారణంగా శుక్రవారం బంజారాహిల్స్ సబ్ డివిజన్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో కరెంట్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

- బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 2 సబ్ స్టేషన్ పరిధిలోని బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 2, షాంగ్రిల్లా ప్లాజా, సాగర్ సొసైటీ, ఐడీబీఐ, చల్లా ఐ కేర్ ఆస్పత్రి తదితర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు కరెంట్ సరఫరా ఉండదు.
- ఎల్వీ ప్రసాద్ సబ్ హాస్పిటల్ సబ్ స్టేషన్ పరిధిలోని జింఖానా క్లబ్, కేబీఆర్ పార్కు, క్రీమ్ స్టోన్, వరుణ్ మోటర్స్, ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5గంటల దాకా కరెంట్ సరఫరా ఉండదని బంజారాహిల్స్ ఏడీఈ గోపీ తెలిపారు.



**చెక్కు అందజేత:** రహ్మత్‌నగర్ డివిజన్ రాజీవ్‌గాంధీ నగర్‌కు చెందిన కలిగిరి ఆనంద్‌కు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.60 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును గురువారం కార్పొరేటర్ సీఎన్ రెడ్డి అందజేశారు.– జూబ్లీహిల్స్, జనవరి16

# ఆదేశాలు ఇచ్చినా..ఆగని ఆక్రమణలు

- హైడ్రా కమిషనర్ ఆదేశాలు బేఖాతరు
- గొల్లవాని కుంటలో తాజాగా సెల్లార్ తవ్వకాలు
- అధికార పార్టీ ప్రజాప్రతినిధి భర్త అండతోనే ఆక్రమణలు
- పట్టించుకోని మున్సిపాలిటీ, ఇరిగేషన్ అధికారులు

*అధికారుల ఆదేశాలకు విలువ లేకుండా పోయింది.. అక్రమార్కులకు అధికార పార్టీ నేతలు అండదండలు తోడవడంతో శంషాబాద్‌లో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతూనే ఉంది. ఇటీవల శంషాబాద్ పట్టణంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ గొల్లవాని కుంట, ధర్మోజి కుంటలను పరిశీలించి పలు హెచ్చరికలు జారీ చేసి పట్టుమని పదిరోజులు కూడా కాలేదు. ఇప్పుడు అదేకుంటలో మరో భారీ అక్రమ సెల్లార్ల తవ్వకాలు చేపట్టారు. ఇంత జరుగుతున్నా..అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నా అక్రమార్కులు మాత్రం తమ పనులు చేసుకుంటూ యధేచ్ఛగా ఆక్రమణలు చేస్తూనే ఉన్నారు. అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి..*
*– శంషాబాద్ రూరల్, జనవరి 16 :*



శంషాబాద్ గొల్లవానికుంటలో చేపడుతున్న భారీ సెల్లార్ నిర్మాణం

### అసలు ఏం జరుగుతుంది.... ?

పట్టణంలోని సర్వే నంబర్ 104లో గొల్లవానికుంట 22 ఎకరాల 23 గుంటల విస్తీర్ణంలో ఉంది. యాభై ఏళ్ల కిందట రైతులు తమ సొంత పొలాల్లో దీనిని ఏర్పాటు చేసుకోవడంతో ఈ కుంట గ్రామ మ్యాపుల్లో ఉంది. అదే విధంగా శాటిలైట్ చిత్రాల్లో కూడా నమోదైంది. రెవెన్యూ, ఇరిగేషన్ రికార్డుల్లో మాత్రం ఈ కుంటలేదు. అయితే ఈ కుంట భూమి మొత్తం పట్టాభూములు కావడంతో కాలక్రమేణా నీళ్లు తగ్గిపోవడం ఈ భూమిపై పలు లావాదేవీలు క్రయవిక్రయాలు జరిగాయి. చివరికి ఇక్కడ స్థలాలు కొన్న వారు కాస్తా విల్లాలు, ఇండ్ల నిర్మాణం చేసుకుంటున్నారు. ఇంకా కొన్ని నిర్మాణాలు జరుగుతున్నాయి. కుంట ఆక్రమణ జరుగుతున్న తీరుపై హైడ్రాకు ఫిర్యాదులు రావడంతో ఈ నెల 9న కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. చట్టబద్ధమైన రీతిలో కుంటను స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. భూములు తానే విక్రయించినట్లు చెప్పిన ఓ ప్రజాప్రతినిధి భర్తను సైతం అనుమతులు లేని చోట్ల భూ విక్రయాలు ఎలా చేస్తావంటూ మందలించారు. నిర్మాణాలు జరుగుతున్న తీరుపై మున్సిపాలిటీ అధికారులను కూడా ప్రశ్నించారు. కుంట స్థలంలో విక్రయాలు జరపకూడదని అదేవిధంగా నిర్మాణాలు చేపట్టకూడదంటూ ఆదేశించారు.

**ధర్మోజికుంట బఫర్ జోన్‌లో కూల్చని ప్రహరీ**



ధర్మోజికుంట బఫర్‌జోన్‌లో నిర్మాణం చేసిన భారీ అక్రమ ప్రహరీగోడపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించినా.... నేటికి ఆ ప్రహరీపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి. రెండు రోజుల్లో చర్యలు తీసుకోవాలి... లేదా మీ పై చర్యలు ఉంటాయని ఇరిగేషన్ ఏఈ మౌనికను కమిషనర్ హెచ్చరించినా ఫలితం కనిపించడంలేదు.

తాజాగా......: హైడ్రా కమిషనర్ ఆదేశించి... హెచ్చరించి వెళ్లిన వెంటనే కుంట స్థలంలో తాజాగా భారీ అక్రమ సెల్లార్లు, నిర్మాణాలు మరింత ఊపందుకున్నాయి. ప్రజాప్రతినిధుల అడుగులకు మడుగులొత్తుతున్న కొందరు మున్సిపల్ అధికారులు సైతం వాటిని పట్టించుకోవడం లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గొల్లవాని కుంటపై హైడ్రా ఓ వైపు చట్టబద్ధమైన పద్ధతిలో ముందుకెళ్తున్నామని ప్రకటించినా అక్రమార్కులు మాత్రం తమ పనులు ఆపకపోవడంపై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### అనుమతులు ఇవ్వలేదు

**– మున్సిపల్ కమిషనర్, సుమన్‌రావు**

శంషాబాద్ మున్సిపాలిటీలో జీవో నంబర్ 111 పరిధిలో ఉండడంతో నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. ముఖ్యంగా గొల్లవానికుంటలో సెల్లార్ తవ్వకాలు చేపడుతున్న తీరును పరిశీలించి పనులు నిలిపివేస్తాం. శంషాబాద్ పట్టణంలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటాం.

### నోటీసులు జారీ చేశాం

**– ఇరిగేషన్ ఏఈ, మౌనిక**

ధర్మోజికుంట బఫర్‌జోన్‌లో చేపట్టిన భారీ ప్రహరీగోడ నిర్మాణదారులకు నోటీసులు జారీ చేశాం. కాని వారి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి స్పందనలేదు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం.

## 'రైతు భరోసా' కోసం భూముల పరిశీలన

బండ్లగూడ,జనవరి 16 :రాజేంద్రనగర్ మండల కేంద్రంలో రైతు భరోసా సర్వేను అధికారులు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గురువారం రాజేంద్రనగర్ మండల తహసీల్దార్ రాములుతో కలిసి జిల్లా వ్యవసాయ అధికారి నరసింహరావు,అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారిని లీనా, ఏవో కవిత తదితరులు కలిసి ప్రేమవతి పేట గ్రామంలో పంట పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులను వారు పండించే పంటల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నరసింహ రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల అనుసారంగా సాగుకు పనికొచ్చే భూములకు రైతు భరోసా ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



ప్రేమవతిపేటలో మ్యాప్‌ద్వారా పొలాలను పరిశీలిస్తున్న అధికారులు

## వ్యాపారి ఇంట్లో నగదు మాయం

బంజారాహిల్స్: యజమాని ఇంట్లో నగదు చోరీ చేసిన పనిమనిషిపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 3లో నివాసం ఉంటున్న నితిన్ సింఘానియా అనే వ్యాపారి ఇంట్లో ఈనెల 13న టేబుల్ మీద పెట్టిన రూ.93 వేల నగదు మాయమయ్యాయి. ఇంట్లో ఉన్న వారందరినీ వాకబు చేయగా తమకు తెలియదని తెలిపారు. తమ ఇంట్లో పనిచేస్తున్న శారద అనే పనిమనిషి మీద అనుమానం వ్యక్తం చేస్తూ నితిన్ సింఘానియా గురువారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## యువకుడి ఆత్మహత్య

బంజారాహిల్స్,జనవరి 16: అనుమానాస్పద స్థితిలో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..రాజస్థాన్‌లోని కరౌలి జిల్లా ఖేరియా ప్రాంతానికి చెందిన మోను కోలి(26) అనే యువకుడు మార్బుల్ వర్క్ చేస్తూ బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 2లోని ఇందిరానగర్‌లో నివాసం ఉంటున్నాడు. అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న కైలాష్ చంద్ అనే వ్యక్తికి స్నేహితుడిగా ఉన్నాడు. కాగా బుధవారం ఉదయం కైలాష్ చంద్ తన గదికి తాళం వేసి పనికెళ్లి రాత్రి ఇంటికి తిరిగొచ్చేసరికి తన గది తాళం పగలగొట్టబడి కనిపించింది. లోపలినుంచి గడియ పెట్టుకుని ఉండడంతో తలుపులు పగలగొట్టి లోనికి వెళ్లి చూడగా స్నేహితుడు మోనూ కోలి తాడుతో ఉరేసుకుని కనిపించాడు. ఈ మేరకు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. బీఎన్‌ఎస్ 194 సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## లక్ష డప్పులు-వేల గొంతుల ప్రదర్శనకు తరలిరావాలి

బొల్లారం, జనవరి 16: ఫిబ్రవరి 7న నగరంలో జరిగే లక్ష డప్పులు, వేల గొంతుల మహా ప్రదర్శనకు బీసీ కవులు, కళాకారులు, రచయితలు, మేధావులు లక్షలాదిగా తరలిరావాలని ప్రముఖ కవి, గాయకుడు దరువు అంజన్న పిలుపునిచ్చారు. కంటోన్మెంట్‌లోని డ్రీమ్‌లాండ్ గార్డెన్‌లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏండ్ల పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ అమలు దగ్గరలోనే ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**PUBLIC NOTICE**

General Public are hereby informed that my Clients intends to enter into a transaction in respect of the immovable property more particularly described in the Schedule hereunder and referred to herein as the "Schedule Property" with its present owners, 1.Sri. K. Srinivas Yadav, 2. Sri. K.Suresh Yadav, 3. Sri. K. Mahesh Yadav, 4.Sri.K.Sattaiah Yadav, 5.Sri.K.Srikanth yadav, 6.Sri.K. Naveen yadav, 7.Sri.K.Narsimha Yadav 8.Sri.K.Srisailam yadav, 9.Sri.K.Murali Yadav, 10.Sri. K.Sai Krishna Yadav, 11. Sri.K.Kannaiah Yadav, 12. Sri. K.Muthyalu Yadav, 13.Sri.K.Vinod Kumar Yadav, (hereinafter referred to as the "Owners"), who has represented to our Clients that they are the sole and absolute owners of the Schedule Property having unrestricted rights of alienation over the same. The Owners has further represented to our Clients that the Schedule Property is free from all encumbrances, charges, lien, litigations and/or any third party rights/ claims of any nature whatsoever.
Notice is hereby given to the general public that if any person/s, entity, company, firm, institution (corporate or otherwise) or if anybody has or claims is having any objection, claim, interest, dispute for the above intended sale transaction, any right, title, Interest, pending litigation, tenancy, mortgage, charge, lien or demand or any other interest of whatsoever nature in or upon the Schedule Property or any part thereof he/she/they may contact the undersigned with the documentary proof substantiating his/her/their objections/claims/ details of dispute/s with in 7 (Seven) days from the date of this Notice, failing which, it shall be deemed that the aforesaid Owners has a clear and marketable title to the Schedule Property and that none else has any right, title, interest or claim whatsoever in respect of the Schedule Property; and our Clients would be at liberty to proceed to enter into and complete the intended transaction in respect of the Schedule Property. Any objections and/or claims received after the expiry of the period mentioned above shall neither be entertained nor be binding on our Clients.

**SCHEDULE OF PROPERTY**

All that piece and parcel of the Agricultural Land Admeasuring AC.0-23 Guntas Out of Ac.2-06 Guntas, in Survey No.120, Situated at Narsing Village, Gandipet Mandal, Ranga Reddy District And Bounded BY : NORTH:Apartments, SOUTH:Open Land, EAST:40' Wide Road, WEST: 40'Road

**Sd/- M/S. MANJUSHA BHARDWAJ, BA, LL.B**
ADVOCATE
#Flat No.101, Seven Hills Apartment,
Venkateswara Colony, Road No.10, Saroornagar,
Hyderabad-500035, Mob: 9392056031
Email: manju.jcj@gmail.com

**IN THE COURT OF HON'BLE III ADDL. DISTRICT JUDGE, R.R.DISTRICT, AT L.B.NAGAR**
**I.A. No. 1042 of 2024**
**IN**
**O.S. No. 1048 of 2015**
**BETWEEN:**
P.Ramakrishna, S/o. P.Pandu, Aged about 46 years, Occ: Agriculture, R/o. H.No. 1-7-3, Rajendranagar, R.R. District. ...Petitioner /Third Party
**AND**
1. V.Ramachandra Rao, S/o. Musalaiah, Aged about 58 years, Occ: Business, R/o. H.No. 8-2-686/8/2, Road No. 12, Banjara Hills, Hyderabad-500 034. ...Respondent/ Plaintiff
2. Sri Inuganti Venkata Rao, S/o. I.Venkata Ranga Rao, Aged about 52 years, Occ: Business, R/o. Plot No. 133, Flat No. 301, Refcom Raja Soudha Apartment, Mothinagar, Hyderabad-18. ...Respondent/Plaintiff/Def No. 15

Please take notice that the above petition filed under Sec.151 (seeking setting aside compromise decree) in the above suit and the above I.A. is posted on **27-01-2025** at 10.30 A.M. for your appearance. Therefore you are hereby directed to appear in person or through pleader failing which you will be set exparte.
BY ORDER OF THE COURT
**K.K.WAGHRAY ALTAF-UR-REHMAN SHASHANK GOEL, Advocates**
Counsel for Petitioners
H.No. 6-3-596/63/A/1, Naveen Nagar Colony, Road No. 1, Banjara Hills, Hyderabad-500 004, **Ph: 9848027119.**

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that my client Smt.R. Ramadevi, W/o. Sri.R. Bhasker, Aged about 44 years, Occ:Housewife, Dilsukhnagar, Hyderabad has entered into Memorandum of Understanding Dated 11-01-2025 with (1) Smt.Nagasiddu Paru, W/o. Late Tukaram, (2) Nagasiddu Amban, S/o. Late Tukaram, (3) Nagasiddu Siddppa, S/o.Late Tukaram (4) Smt. Nagasiddu Padma, D/o.Late Tukaram (5) Nagasiddu Sunil, S/o. Late Tukaram (6) Nagasiddu Nag, S/o.Late Tukaram, (7) Smt. Nagasiddu Navsu Bai, W/o. Late Kakaba and (8) Nagasiddu Shivaji, S/o.Late Kakab, all are residents of H.No.8-2-609/1/M, Gouri Shankar Colony, Road No.11, Banjara Hills, Hyderabad, to purchase the Agriculture Land to an extent of Ac.2-03 guntas, in Sy.No.186/U, situated at VATTINAGULAPALLY Village of Gandipet Mandal, Ranga Reddy District with the boundaries NORTH - Road SOUTH - Land belongs to Venkat Reddy EAST - Vendors Land WEST - Road and my client have paid a considerable amount as an advance-cum-part sale consideration as per the terms of the said Memorandum of Understanting. If any person or persons, government bodies, local bodies, agents or any individual having any objections, claims, whatsoever over the above said property, they may contact the undersigned within (7) days from the date of this Publication /Notice with all relevant and original documents failing which the sale transaction will be completed and thereafter no objections or claims will be entertained.
Sd/- **(RAPOLU BHASKER)**
**(RAPOLU AHINAV),** Advocates
# 16-2-740/7, Plot No.7, Road No.1,
Kalyan Nagar, Gaddiannaram Road,
Dilsukhnagar, Hyderabad
Cell No.9848498029

**IN THE COURT OF HON'BLE III ADDL. DISTRICT JUDGE, R.R.DISTRICT, AT L.B.NAGAR**
**I.A. No. 1042 of 2024**
**IN**
**O.S. No. 1048 of 2015**
**BETWEEN:**
P.Ramakrishna, S/o. P.Pandu, Aged about 46 years, Occ: Agriculture, R/o. H.No.1-7-3, Rajendranagar, R.R. District. ...Petitioner /Third Party
**AND**
1. Smt. Tasneem Jahan, W/o. Mohd. Naseer Ahmed, D/o. Late Mohd. Abdul Kareem Khan, Aged about 52 years, Occ: House wife, R/o. Flat No. 321, Place "A", Happy Homes Tower, Upperpally, Rajenderanagar, R.R. District.
2. Gajji Anasuya, W/o. Late Sattiaah, Aged 72 years, Occ: Household, R/o. 1-3-22, Budwel Village, Rajendranagar Municipality, R.R. District.
3. Gajji Ramesh, S/o. Late Sattiaah, Aged 47 years, Occ: Business, R/o. 1-3-22, Budwel Village, Rajendranagar Municipality, R.R. District.
4. Gajji Venkatesh, S/o. Late Sattiaah, Aged 47 years, Occ: Welder, R/o. 1-3-22, Budwel Village, Rajendranagar Municipality, R.R. District.
5. Gajji Suresh, S/o. Late Sattiaah, Aged 44 years, Occ: Govt. Employee, R/o. 1-3-22, Budwel Village, Rajendranagar Municipality, R.R. District.

...Respondents/ Defendant Nos.7, 10 to 13

Please take notice that the above petition filed under Sec.151 (seeking setting aside compromise decree) in the above suit and the above I.A. is posted on 27-01-2025 at 10.30 A.M. for your appearance. Therefore you are hereby directed to appear in person or through pleader failing which you will be set exparte.
BY ORDER OF THE COURT
**K.K.WAGHRAY, ALTAF-UR-REHMAN, SHASHANK GOEL, Advocates**
**Counsel for Petitioners**
H.No. 6-3-596/63/A/1, Naveen Nagar Colony, Road No. 1, Banjara Hills, Hyderabad-500 004, **Ph: 9848027119.**

# అభివృద్ధికి అందరూ సహకరించాలి

*రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్*

శంషాబాద్ రూరల్, జనవరి 16 : అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ కోరారు. గురువారం శంషాబాద్ మున్సిపాలిటీ లోని 14 వార్డు ఇంద్రారెడ్డికాలనీలో రూ.70 లక్షలతో నూతనంగా నిర్మాణం చేపట్టి కమ్యూనిటీహాల్‌ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. శంషాబాద్ మున్సిపాలిటీ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు రూ. 200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, వైస్ చైర్మన్ బండిగోపాల్, మాజీ సర్పంచ్ గణేష్‌గుప్త, కమిషనర్ సుమన్‌రావు, కౌన్సిలర్లు అజయ్, జాంగీర్‌ఖా న్, ఆయిల్‌కుమార్, చెన్నం అశోక్,మేకల వెంకటేశ్, భారతమ్మ, వెంకటేశ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సంతోష్‌గౌడ్, వెంకటేశ్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



14వ వార్డు ఇంద్రారెడ్డి కాలనీలో కమ్యూనిటీహాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, తదితరులు

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్**

శంషాబాద్ రూరల్, జనవరి 16 : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడం కోసమే క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నట్లు జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్ తెలిపారు. గురువారం శంషాబాద్ మున్సిపాలిటీలోని గండిగూడ గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్ దత్, మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు,ఆర్ఐ కృష్ణలతో పాటు పలువురు అధికారులు ఉన్నారు.



గండిగూడలో సర్వేను తనిఖీ చేస్తున్న అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్, తదితరులు

## సీవరేజీ పూడికతీత పనులు పరిశీలన

**జలమండలి 90 రోజుల మలివిడత కార్యాచరణ**

జూబ్లీహిల్స్,జనవరి16: సీవరేజీ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ లక్ష్యంగా 90 రోజుల మలివిడత కార్యాచరణ చేపడుతున్నట్లు జలమండలి జీఎం ఎస్.హరిశంకర్ తెలిపారు. గురువారం యూసుఫ్‌గూడ వెంకటగిరిలోని జలమండలి జూబ్లీహిల్స్ సెక్షన్‌లో పర్యటించి సీవరేజీ పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 2 నుంచి ఏప్రిల్ 2 వరకు సీవరేజీ సమస్యల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ సెక్షన్ మేనేజర్ బి.వెంకటేశ్, సిబ్బంది పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ సెక్షన్‌లో సీవరేజీ పనులను పరిశీలిస్తున్న జీఎం హరిశంకర్







*వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలంటూ సైఫాబాద్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ అవేర్‌నెస్ వీక్‌లో భాగంగా నెక్లెస్‌రోడ్డులో నిబంధనలు పాటిస్తూ హెల్మెట్లు ధరించిన వారికి ఎస్సై వినయ్ నేతృత్వంలో సిబ్బంది వాహనదారులకు గులాబీ పువ్వులు అందజేసి అభినందించారు.– ఖైరతాబాద్, జనవరి 16 :*





## రోగాన్ని సైతం నయం చేసే కళ సంగీతం

చిక్కడపల్లి, జనవరి 16: రాయిని సైతం కరిగించి, మనిషి రోగాన్ని సైతం నయం చేసే కళ సంగీతమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ వెంకట్ గరికపాటి అన్నారు. శ్రీరామ సంస్కృతిక సేవ సంస్థ, నాద వినోద సంగీత అకాడమీ (యూఎస్ఏ) సంయుక్త ఆధ్వర్యంలో మణిశాస్త్రి సమర్పణలో సినీనటి జయప్రద 50 ఏండ్ల సినీ ప్రస్థానం సందర్భంగా స్వర్ణోత్సవ కార్యక్రమం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిలుగా హాజరైన వెంకట్ గరికపాటి మాట్లాడారు. ఈ సందర్భంగా అమెరికాకు చెందిన మణిశాస్త్రికి 'మధురగాన తేజో ద్వీమణి' బిరుదును అంకితం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంగీత విభావరి సభికులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సమావేశంలో సంగీత దర్శకుడు, లిటిల్ మ్యూజియన్ అకాడమీ వ్యవస్థాపకుడు కొమండూరి రామాచారి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న వెంకట్ గరికపాటి

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

శంషాబాద్ రూరల్, జనవరి 16 : నేడు శంషాబాద్ పట్టణంలోని మధురానగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ షేక్‌బాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మధురానగర్‌కాలనీ, శ్రీనివాసకాలనీ, రిజిస్ట్రేషన్ కార్యాలయం పరిధిలో విద్యుత్ తీగల మరమ్మతులతో పాటు ఇతర సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. దీంతో పాటు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివేకానంద నగర్ కాలనీలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని వివరించారు. శంషాబాద్ మండలంలోని మల్కారం ఫీడర్ పరిధిలోని మల్కారం, నానాజీపూర్, రాయన్నగూడ, కవేలిగూడ, రామంజాపూర్, బోతిగూడ గ్రామాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.